www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
11 అక్టోబర్ 2023
సంపుటి : 1, సంచిక: 358

# విశాల భారతి
తెలుగు దినపత్రిక




## అవినీతిలో తెలంగాణ నంబర్ 1



- కేసీఆర్ ఈ రాష్ట్రానికి చేసిందేంటి?
- మజ్లిస్ చేతిలో కారు రిమోట్
- కేంద్రం తెలంగాణకు ఎంతో చేసింది
- డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి
- అప్పుడే రాష్ట్రాభివృద్ధి
- ఆదిలాబాద్ జనగర్జనసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**విశాలభారతి, ఆదిలాబాద్:** తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉండాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ బీజేపీ నిర్వహించిన తెలంగాణ జనగర్జన సభలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. మనం ఇక్కడ నినదిస్తే హైదరాబాద్‌లో ఉన్న కేసీఆర్‌కు వినపడాలని అన్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ తన కుటుంబం కోసమే పని చేశారని అమిత్ షా అన్నారు. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ చేశామని కేసీఆర్ చెబుతుంటారని, రైతుల ఆత్మహత్యల విషయంలో రాష్ట్రాన్ని నెంబర్ 1 గా కేసీఆర్ చేశారని అన్నారు. అవినీతి విషయంలోనూ నెంబర్ 1గా చేశారని అన్నారు. కేసీఆర్ ఎన్నికల గుర్తు కారు కానీ, ఆ కారు స్టీరింగ్ మాత్రం ఒవైసీ దగ్గర ఉంటుందని ఎద్దేవా చేశారు. మజ్లిస్ కనుసన్నుల్లో నడిచే బీఆర్ఎస్ ను పీకి పారేసి మోదీ నేతృత్వంలోని బీజేపీకి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. ‘‘మోదీ సర్కారు సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించి శత్రువులను తరిమి కొట్టింది. అదేవిధంగా మోదీ ప్రభుత్వం ఆర్టికల్ 370 ఎత్తివేసి కశ్మీర్‌కు విముక్తి కల్పించింది. ప్రతి పేద మహిళకు మోదీ గ్యాస్ సిలిండర్ ఇచ్చారు. దళితులు, గిరిజనుల కోసం మోదీ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. రైతుల ఖాతాల్లో ఏటా రూ.6 వేలు వేస్తున్నాం. ఒడిశాలో పుట్టి పెరిగిన పేద గిరిజన మహిళను మోదీ రాష్ట్రపతిని చేశారు’’ అని అమిత్ షా అన్నారు. తెలంగాణలో ట్రైబల్ వర్సిటీకి బీఆర్ఎస్ సర్కార్ సహకరించలేదని అమిత్ షా తెలిపారు. గిరిజన వర్సిటీకి కేసీఆర్ సర్కారు జాగా చూపించలేదని.. అందుకే ఆలస్యమైందని చెప్పారు. పసుపు బోర్డు, కృష్ణ ట్రిబ్యునల్ మోదీ ఘనతేనని చెప్పారు. ఎన్నికల హామీలను కేసీఆర్ విస్మరించాడని అమిత్ షా ఆరోపించారు. కేవలం కేటీఆర్ ను ఎలా సీఎంను చేయాలనే కేసీఆర్ పదేళ్లుగా ఆలోచిస్తున్నారని అన్నారు.



## నామినేటెడ్ నియామకాలను రద్దు చేస్తాం

**బీఆర్ఎస్ కోసం కొందరు అధికారులు కార్యకర్తల్లా పనిచేస్తున్నారు ● పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**



**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో పొత్తులపై ఇంకా చర్చలు జరుగుతున్నాయని పీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో రేవంత్ విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ కోసం కొందరు అధికారులు కార్యకర్తల్లా పని చేస్తున్నారని, వారిపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇందుకోసం పార్టీలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న మీడియా సంస్థల యజమానులపై కూడా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ నేతల్లో మనస్పర్థలు వచ్చాయని తప్పుడు ప్రసారాలు చేయడం ద్వారా క్యాడర్‌ను గందరగోళానికి గురి చేసే ప్రయత్నాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత ఆరు నెలల నుంచి సీఎం కేసీఆర్ నియమించిన రాజకీయ పరమైన నామినేటెడ్ నియమకాలన్నింటిని రద్దు చేస్తామన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల టికెట్లపై మాత్రమే నిర్ణయం తీసుకుంటున్నామని, కాంగ్రెస్ నేతలకు ఇంకా ఎంపీ, ఎమ్మెల్సీ, ఇతర పదవుల ఇలా చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. పార్టీ కోసం పని చేస్తున్న వారిని తప్పకుండా గుర్తిస్తామన్నారు.



రాహుల్..

## 60 ఏండ్లు ఏం చేశారు?

- బీసీలు ఇప్పుడే గుర్తొచ్చారా?
- బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది కేసీఆరే
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**విశాలభారతి, హైదరాబాద్:** రాహుల్ గాంధీకి బీసీలు ఇప్పుడే గుర్తొచ్చారా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. 60 ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండి కూడా బీసీలను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీ జనగణన చేయాలని డిమాండ్ చేస్తున్న రాహుల్ గాంధీ గత 60 ఏళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా ఎంత మంది బీసీలు ఉన్నారో గుర్తించాలని అన్నారు. బీసీ మంత్రిత్వ శాఖ గురించి బీఆర్ఎస్ ఎన్ని సార్లు అడిగినా కేంద్రంలో బీజేపీ స్పందించలేదని.. కాంగ్రెస్ కనీసం మాట్లాడలేదని అన్నారు. 2014లో కేసీఆర్ సీఎం కాగానే, బీసీలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానించారని గుర్తు చేశారు. బీసీలకు ప్రత్యేక కమిషన్ ఉండాలని బీఆర్ఎస్ తొలిసారి డిమాండ్ చేసిందని అన్నారు. 201617లో కేంద్రం బీసీ కమిషన్ పెట్టిందని అన్నారు. దేశంలో ఇంత మంది బీసీలు ఉంటే వారి కోసం కేంద్రంలో బీసీ సంక్షేమ శాఖ ఉండాలని కూడా డిమాండ్ చేశారు. గత 60 ఏళ్లలో రాహుల్ గాంధీ బీసీల గురించి ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. దేశంలో బీసీలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.



బీఆర్ఎస్ మేనిఫెస్టో వస్తే..

## ప్రతిపక్షాలకు మైండ్ బ్లాకే

- తెలంగాణ పథకాలను దేశం మొత్తం అమలు చేస్తున్నారు
- వరి ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నంబర్ వన్
- అసత్య సర్వేలతో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం
- వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణ పథకాలను దేశం మొత్తం అమలు చేస్తున్నారని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఒకప్పుడు తిండి లేని తెలంగాణ.. ఈరోజు దక్షిణ భారతదేశ ధాన్య బండాగారంగా మారిందన్నారు. వరి ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ అయిందని పేర్కొన్నారు. ఈ నెల 15 న బీఆర్ఎస్ మేనిఫెస్టో మిగతా 2లో

అమిత్ షా, మోదీ ఎన్ని అబద్ధాలాడినా

## తిరస్కారం తప్పదు

- బీజేపీకి 110 స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు ఖాయం
- అమిత్ షా ప్రసంగమంతా అబద్ధాలే
- బీజేపీ స్టీరింగ్ అదానీ చేతుల్లో
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,విశాలభారతి:** ఆదిలాబాద్ సభలో బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ను ఉద్దేశించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్ని అబద్ధాలాడినా బీజేపీకి ప్రజల తిరస్కారం తప్పదని మంత్రి పేర్కొన్నారు. అబద్ధాల అమిత్ షా పార్టీకి తెలంగాణలో గుణపాఠం తప్పదని ధ్వజమెత్తారు. ఆదిలాబాద్లో అమిత్ షా ప్రసంగమంతా అబద్ధాలేనని మంత్రి ఆరోపించారు. నవంబర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ 110 స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు ఖాయమని మంత్రి వ్యాఖ్యానించారు. పరివార్ వాద్ అంటూ అమిత్ షా మాట్లాడితే ప్రజలు పరిహాసం చేస్తున్నారని పేర్కొన్నారు. అమిత్ షా కుమారుడు క్రికెట్ ఎప్పుడు ఆడారో.. ఆయన దేశ ప్రజలకు స్పష్టం చేయాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తున్న పార్టీలను, నేతలను ప్రశ్నించే నైతికత అమిత్ షాకు లేదని మిగతా 2లో

## అజహారుద్దీన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

**హెచ్‌సీఏ ఓటరు జాబితాలో జోక్యం చేసుకోలేమన్న న్యాయస్థానం**




**హైదరాబాద్,విశాలభారతి:** హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు అజారుద్దీన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హెచ్‌సీఏ ఓటర్ జాబితా నుంచి తన పేరు తొలగించడంపై అజారుద్దీన్ సుప్రీంకోర్ట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. తనని హెచ్‌సీఏ ఎన్నికల్లో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వాలని అజార్ కోరారు. అయితే ఇప్పటికే ఓటర్ జాబితా వచ్చేసిందని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ తరుణంలో జోక్యం చేసుకోలేమని ఉన్నతన్యాయస్థానం స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు నియమించిన ఏకసభ్య కమిటి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపింది. అజారుద్దీన్ వాదనతో ఏకీభవించని సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ అక్టోబర్ 31 కు వాయిదా వేసింది.




## గ్రూప్-2 పరీక్ష వాయిదా..

**జనవరి 6, 7న నిర్వహించాలని టీఎస్పీఎస్సీ నిర్ణయం**

హైదరాబాద్,విశాలభారతి: గ్రూప్-2 పరీక్షను వాయిదా వేస్తున్నట్లు టీఎస్పీఎస్సీ ప్రకటించింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో.. నవంబర్ 2, 3 తేదీల్లో జరగాల్సిన పరీక్షల నిర్వహణకు సిబ్బంది కేటాయింపు కష్టమని టీఎస్పీఎస్సీకి కలెక్టర్లు స్పష్టం చేశారు. దీంతో పరీక్ష నిర్వహించలేమనే అభిప్రాయానికి వచ్చిన టీఎస్పీఎస్సీ వాయిదా వేస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ పరీక్షను జనవరి 6, 7 తేదీల్లో నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది.

## ఎర్రబెల్లి ఎన్ని కుట్రలు చేసినా.. గెలుపు నాదే



- బీఆర్ఎస్ మేడిపండు అభివృద్ధిపై పాలకుర్తి ప్రజల తిరుగుబాటు
- క్షేత్ర స్థాయిలో పార్టీలకతీతంగా మద్దతు ఇస్తున్నారు..
- ఎక్కడికి వెళ్లినా అక్కలా.. అమ్మలా ఆదరిస్తున్నరు..
- సేవ చేసేందుకే వచ్చా.. నిత్యం ప్రజల మధ్యనే ఉంటా..
- ‘విశాల భారతి’తో కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో ప్రతినిధి :** ‘ప్రజలే నా బలం.. పార్టీ క్యాడరే నా బలగం. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు కాంట్రాక్టర్లకు వరం కాగా.. నియామకాలు కల్వకుంట్ల కుటుంబంలోనే జరిగాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ఎంతో ప్రగతి సాధిస్తుందని ప్రజలు కలలు కన్నారు. కానీ రాష్ట్రంలో, ముఖ్యంగా పాలకుర్తిలో అభివృద్ధి ‘మేడిపండు సామెత’ను తలపిస్తుండడంతో ప్రజలు దొరల పాలనపై తిరగబడుతున్నారు. మంత్రి సొంత భూములు పెంచుకుంటూ, ప్రభుత్వ భూములు అమ్ముతుండడంతో ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి వరంగల్‌జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. ఇక్కడ ఈ సారి అన్ని సీట్లు గెలిచి తీరుతాం. గత కాంగ్రెస్‌హయాంలో ఉమ్మడి నియోజకవర్గంలో తప్పా.. పాలకుర్తి ప్రజలకు ఒరిగిందేమీ లేదు. దయాకర్‌రావు మోసపూరిత విధానాలతో విసిగి వేసారిన ప్రజలు తన పట్ల ప్రజలు చూపిస్తున్న ఆదరణ మాటల్లో చెప్పలేనిది. అమెరికాలో ఎంతో కష్టపడి నిర్మించుకున్న వ్యాపార సామ్రాజ్యం, వందల కోట్ల రూపాయల ఆస్తులు వదులుకొని ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా.. అనుక్షణం వాళ్ల మధ్యనే ఉంటా’ అంటూ పీసీసీ నేత, కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి ‘విశాల భారతి’ తో చెప్పుకొచ్చారు. నియోజకవర్గంలో తమ కుటుంబానికి ఉన్న క్లీన్ ఇమేజ్, గత 30 ఏండ్లుగా ఈ గడ్డ ప్రజలకు తాను స్వచ్ఛందంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు తన విజయానికి దోహదపడనున్నాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. మిగతా 2లో

### ‘గడప గడపకు కాంగ్రెస్’కు ఊహించని స్పందన

ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా పాలకుర్తి టికెట్ నాదే.. గెలుపు కూడా నాదే.. గత నాలుగు రోజులుగా పాలకుర్తి నియోజకవర్గంలో ‘గడప గడపకు కాంగ్రెస్– - పల్లె పల్లెకు ఝాన్సమ్మ’ ప్రజా చైతన్యయాత్ర నిర్వహిస్తున్నాం. పాలకుర్తి మట్టి మనుషుల ఆత్మీయత, అభిమానం, వారు ఇచ్చే గెలుపు భరోసా వింటుంటే తనకు ఎంతో గర్వంగా అనిపిస్తుంది. నియోజకవర్గంలో 3 పర్యాయాలు గెలిచిన వెలమ దొర గారడి మాటలు, అవినీతి పాలనతో విసిగిపోయామని ‘చాలు దొర– సెలవు దొర’ అంటూ పాటలు పాడుతూ మరీ చెప్తున్నారు.

## అమిత్ షా, మోదీ ఎన్ని అబద్ధాలాడినా
# తిరస్కారం తప్పదు

మొదటి పేజీ తరువాయి

మంత్రి ఫైర్ అయ్యారు. 'అబద్ధాల అమిత్ షా పార్టీకి రాష్ట్రంలో గుణపాఠం తప్పదు. అమిత్ షా ప్రసంగమంతా అబద్ధాలే. అమిత్ షా, మోదీ ఎన్ని అబద్ధాలాడినా బీజేపీకు తిరస్కారం తప్పదు. బీజేపీకి 110 స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు ఖాయం. పరివార్ వాద్ అంటూ అమిత్ షా మాట్లాడితే ప్రజలు పరిహాసం చేస్తున్నారు. పదేళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఒక్క విద్యాసంస్థ ఇవ్వలేదు. మా స్టీరింగ్ మా చేతుల్లోనే ఉంది.. బీజేపీ స్టీరింగ్ అదానీ చేతుల్లో ఉంది. తెలంగాణలో మత రాజకీయాలు చెల్లవు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ అగ్రస్థానమన్న అమిత్ షా వ్యాఖ్యలు అసత్యం. రైతు సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంది అని కేటీఆర్ అన్నారు. పదేళ్లలో తెలంగాణకు ఒక్క విద్యాసంస్థను ఇవ్వని పార్టీ బీజేపీ అని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కారు స్టీరింగ్ తమ చేతుల్లోనే ఉందని.. బీజేపీ పార్టీ స్టీరింగే అదానీ చేతిలో ఉందని మండిపడ్డారు. తెలంగాణలో మత రాజకీయాలు చెల్లవని వ్యాఖ్యానించారు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ అగ్రస్థానమన్న అమిత్ షా మాటలు అసత్యమన్నారు. రైతు సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకే అమిత్ షా అబద్ధాలు చెప్పారని మంత్రి స్పష్టం చేశారు. ఆదిలాబాద్ సీసీఐ ప్రారంభానికి ఐదేళ్ల క్రితం అమిత్ షా ఇచ్చిన హామీకి అతీగతీ లేదని మంత్రి కేటీఆర్ ఆరోపించారు.

# బీఆర్ఎస్ మేనిఫెస్టో వస్తే.. ప్రతిపక్షాలకు మైండ్ బ్లాకే

మొదటి పేజీ తరువాయి

వచ్చిన తర్వాత ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతుందని మంత్రి వివరించారు. హుస్నాబాద్‌లో కార్యకర్తలపై నమ్మకంతో కేసీఆర్ తొలి ఎన్నికల సభ పెడుతున్నారని తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం గ్రామ శివారులో ఈనెల 15న జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ స్థలాన్ని మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి.. కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. అసత్య సర్వేల పేరిట అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నేతలు గోబల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం టికెట్లు కూడా ఇచ్చుకోలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు దిల్లీలో ఎక్కువ.. గల్లీలో తక్కువ ఉంటారని విమర్శించారు. హుస్నాబాద్ ప్రాంతంలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా కాంగ్రెస్, బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. గౌరవెల్లి ప్రాజెక్టు ముఖ్యమంత్రి కేసీఆర్ హుస్నాబాద్‌కు ఇచ్చిన గొప్ప వరమని పేర్కొన్నారు. 2009 మేనిఫెస్టోలో కాంగ్రెస్ పెట్టిన ఏ ఒక్క పని చేయలేదని ఆరోపించారు. 2004లో తెలంగాణ ఇస్తామని బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్.. తర్వాత తెలంగాణ ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీని మింగేయాలని చూసిందని ఫైర్ అయ్యారు. 'హుస్నాబాద్‌లో కార్యకర్తలపై నమ్మకంతో కేసీఆర్ తొలి ఎన్నికల సభ పెడుతున్నారు. సీఎం కేసీఆర్.. గౌరవెల్లి ప్రాజెక్టును హుస్నాబాద్‌కు ఇచ్చిన గొప్పవరం. తెలంగాణ పథకాలను దేశం మొత్తం అమలు చేస్తున్నారు. ఈరోజు దక్షిణ భారతదేశ ధాన్య బండాగారంగా మారింది. వరి ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలో రాష్ట్రం నంబర్ వన్ అయింది. ఈ నెల 15న బీఆర్ఎస్ మేనిఫెస్టో వచ్చిన తర్వాత ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతుంది. కనీసం టికెట్లు కూడా ఇచ్చుకోలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ నేతలు దిల్లీలో ఎక్కువ.. గల్లీలో తక్కువ ఉంటారు అని హరీశ్రావు అన్నారు. మూడు గంటలు, మీటర్లు పెడతామంటున్న కాంగ్రెస్, బీజేపీ నేతలు మంచివారో.. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మంచివారో రైతులు ఆలోచించుకోవాలని మంత్రి కోరారు. హైదరాబాద్‌కు ఈశాన్యంలో ఉన్న హుస్నాబాద్ కలిసి వచ్చిన నియోజకవర్గమని.. సీఎం కేసీఆర్ హుస్నాబాద్‌లో మొదటి ఎన్నికల సభ పెడుతున్నారని స్పష్టం చేశారు. ఎవరెన్ని జిమిక్కులు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 15వ తేదీ హుస్నాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి ఎన్నికల ప్రచార బహిరంగ సభలో పాల్గొననున్నారు. అయితే సీఎం 2018లో ఇక్కడి నుంచే ఎన్నికల ప్రచార బహిరంగ సభను ప్రారంభించి విజయ ఢంకా మోగించారు.



# వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు



**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణలో మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ 80 నుంచి 90 సీట్లు గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు విశ్వసించడం లేదని, రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడతారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినా కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటించడానికి సతమతమవుతోందని విమర్శించారు. కాంగ్రెస్‌లో కొత్తవారి రాకతో ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న అభ్యర్థులు టికెట్లు కోల్పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్‌తో కాంగ్రెస్ పార్టీలో గందరగోళం నెలకొందని ఎర్రబెల్లి అన్నారు. అందుకే ఆ పార్టీ అభ్యర్థులను ప్రకటించలేదన్నారు. అభ్యర్థులను ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మరింత గందరగోళంగా మారుతుందన్నారు. బీఆర్ఎస్‌లో సీట్లు ఆశించి దక్కని వారికి అధిష్ఠానం నచ్చచెప్పిందని, కానీ కాంగ్రెస్ పరిస్థితి అది కాదన్నారు. మైనంపల్లి హనుమంత రావు పరిస్థితిని ఉదహరిస్తూ... కాంగ్రెస్‌లో చేరిన తరువాత మైనంపల్లి రెండు సీట్లు అడిగితే అప్పటి వరకు ఆ పార్టీలో చేసిన వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి అంశాలతో కాంగ్రెస్ పార్టీ దెబ్బతినక తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 గ్యారెంటీలతో తమకు వచ్చిన నష్టం ఏమీ లేదని దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పెన్షన్ రూ.350 నుంచి 600 లోపే ఉందని, కానీ తెలంగాణలో నాలుగువేలు ఇస్తామని చెబుతున్నారని విమర్శించారు. ముందు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో నాలుగు వేల పించన్ ఇవ్వాలని హితవు పలికారు. అక్కడ గ్యాస్ రూ.500కే ఇస్తే తెలంగాణలో నమ్ముతారని అన్నారు. హామీలు ఇచ్చిన వారు వారి పాలిత రాష్ట్రాల్లో ఇస్తున్నారో లేదో ఆధారాలు చూపిస్తే ప్రజలు నమ్ముతారని అన్నారు. కానీ బీఆర్ఎస్ అలా కాదన్నారు.

తాము మేనిఫెస్టోలో పెట్టినవి, పెట్టనవి కూడా చేశామన్నారు. 24 గంటలు కరెంట్ ఇస్తామని చెప్పలేదని, కాళేశ్వరానికి నీరు, రైతు బంధు, మిషన్ భగీరథ ఇస్తామని చెప్పలేదని కానీ అవన్నీ చేశామన్నారు. ప్రజలకు ఏవైతే అవసరమో అవన్నీ చేసి చూపించామన్నారు. దేశంలో తెలంగాణ అమలు చేసినన్ని పథకాలు ఏ రాష్ట్రంలోను లేవన్నారు. ఎన్నికల సంబర్భంగా అన్ని వర్గాల కోసం సంక్షేమ మేనిఫెస్టో ప్రవేశపెట్టనున్నట్లు దయాకర్ రావు తెలిపారు. గృహ లక్ష్మి కింద పేదలకు ఇళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు. బీసీ బంధు, దళిత బంధు, మైనారిటీల కోసం పథకాలతో బీఆర్ఎస్ మేనిఫెస్టో దద్దరిల్లుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం బాగా ఉందని ఎర్రబల్లి వెల్లడించారు. రాష్ట్రంలో పేదల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీలో లీడర్లకే దిక్కులేదని, అందుకే బీఆర్ఎస్ నుంచి వెళ్లిన 30 నుంచి 40 మందికి టికెట్లు ఇస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌కు గ్రామాల్లో కార్యకర్తలు ఉన్నా నాయకులు లేరని అన్నారు. బీజేపీ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదన్నారు. నాలుగైదు సీట్లకు మించి రావని అన్నారు. బీఆర్ఎస్‌కు 80 నుంచి 90 మధ్య సీట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇది తనకు ఉన్న రాజకీయ అనుభవంతో చెబుతున్నానని అన్నారు.



## నారాయణ అల్లుడికి హైకోర్టులో ఎదురుదెబ్బ

విశాలభారతి, ఏపీ బ్యూరో: నారాయణ అల్లుడు పునీత్ పిటిషన్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారాయణ అల్లుడు పునీత్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. సీఐడీ నోటీసులను సస్పెండ్ చేయాలని పునీత్ పిటిషన్ దాఖలు చేశారు. సీఐడీ నోటీస్ క్వాష్ చేయాలన్న పునీత్ పిటిషన్‌ను కోర్టు డిస్పోజ్ చేసింది. న్యాయవాదితో కలిసి రేపు సీఐడీ విచారణకు హాజరుకావాలని పునీత్‌ను హైకోర్టు ఆదేశించింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు.. కొత్త కోణాలు వెలుగులోకి : టీడీపీ హయాంలో అమరావతి భూదోపిడీ పర్వంలో కీలకమైన ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కుంభకోణంలో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. అసలు ఇన్నర్ రింగ్ రోడ్డే లేదు..! మాకేం తెలియదంటూ చంద్రబాబు, నారాయణ, లోకేశ్ బృందం ఎంత బుకాయిస్తున్నా అక్రమాల ఒక్కొక్కటిగాబయటపడుతున్నాయి. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ గురించి తమకు ముందుగా ఏమాత్రం తెలియదన్న వారి వాదనలో నిజం లేదని తేలిపోయింది.

## ఈడీ ఎదుట హాజరైన నవదీప్

**మనీ లాండరింగ్ పైనే ప్రశ్నలు ● బ్యాంకు ఖాతాల వివరాలపై ఆరా**



**విశాలభారతి, హైదరాబాద్:** సినీ హీరోఓ నవదీప్ ఈడీ ఎదుట హాజరయ్యారు. ఆయనను ఈడీ అధికారులు ప్రధానంగా బ్యాంక్ ఖాతాలు, ఆర్థిక వ్యవహారాల మీదే ప్రశ్నించినట్టు సమాచారం. డ్రగ్స్ కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ అతన్ను ప్రశ్నించనుంది. డ్రగ్స్ విక్రేతలతో ఆర్థిక లావాదేవీలు, నవదీప్ బ్యాంకు ఖాతాల వివరాలు, అందులో జరిపిన లావాదేవీలపై లోతుగా ఈడీ విచారించనుంది. గుడిమల్కాపూర్ పీఎస్ పరిధిలో ఇటీవల నమోదైన మాదకద్రవ్యాల కేసులో బహిర్గతమైన అంశాల ఆధారంగా ఈనెల 10న విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. పోలీసులకు చిక్కిన నైజీరియన్ డ్రగ్ పెడ్లర్‌తో పాటు తెలుగు సినీ నిర్మాత వెంకటరత్నారెడ్డి, రాంచందర్‌లను విచారించడంతో నవదీప్ పేరు బయటికివచ్చింది.

## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు బిగ్ రిలీఫ్

**ఎన్నిక చెల్లదంటూ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత**



**విశాలభారతి, హైదరాబాద్:** మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు బిగ్ రిలీఫ్ దక్కింది. ఎన్నిక చెల్లదంటూ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టేసింది. తెలంగాణ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక వివాదంపై రాష్ట్ర హైకోర్టు తీర్పు వెలువరించింది. శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదంటూ 2019లో మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. శ్రీనివాస్గౌడ్ 2018లో సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పుల గురించి తప్పుడు సమాచారం అందించారని రాఘవేంద్రరాజు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఎన్నికల అఫిడవిట్‌ను ఒకసారి రిటర్నింగ్ అధికారికి సమర్పించి.. మళ్లీ వెనక్కి తీసుకుని సవరించి అందజేశారని పేర్కొన్నారు. ఇది చట్టవిరుద్ధమని.. ఆయన ఎన్నికను రద్దు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇరు వర్గాల తరపున వాదనలు విన్న ధర్మాసనం తాజాగా పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది.



## రాష్ట్రంలో పేదల ప్రభుత్వమే వస్తుంది

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణలో పేదల రాజ్యం వస్తుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. ఆదిలాబాద్ జన గర్జన సభలో మాట్లాడిన ఆయన... తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ రూ.5 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. ఆ అప్పును ఎలా తీరుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పు కేవలం మోదీ వల్లనే తీరుతుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తాం అంటుంది.. వాళ్లు రాష్ట్ర అప్పును ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో యువత కోసం ఈ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, డీఎస్సీ, గ్రూప్ 1 ఇవన్నీ కలగానే ఉంటాయని తెలిపారు. ఇవన్నీ రావాలి.. తెలంగాణ బాగుపడాలి.. అంటే బీజేపీ రాజ్యమే రావాలని తెలిపారు. కేంద్రంలో ప్రధాని మోదీ హ్యాట్రిక్ సాధించబోతున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్రెడ్డి ధీమావ్యక్తం చేశారు. జన గర్జన సభలో ప్రసంగించిన ఆయన.. తెలంగాణ విమోచన ఉత్సవాలు మొదటిసారి అమిత్షా ఘనంగా జరిపించారని తెలిపారు. ఎన్నికల ప్రకటన తర్వాత తొలి సభ ఆదిలాబాద్లో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనారోగ్య సమస్య కారణంగా ఆయన ఎక్కువ సేపు మాట్లాడలేక పోయారు.

# ఎర్రబెల్లి ఎన్ని కుట్రలు చేసినా.. గెలుపు నాదే

- బీఆర్ఎస్ మేడిపండు అభివృద్ధిపై పాలకుర్తి ప్రజల తిరుగుబాటు
- క్షేత్ర స్థాయిలో పార్టీలకతీతంగా మద్దతు ఇస్తున్నారు..
- ఎక్కడికి వెళ్లినా అక్కలా.. అమ్మలా ఆదరిస్తున్నరు..
- సేవ చేసేందుకే వచ్చా.. నిత్యం ప్రజల మధ్యనే ఉంటా..
- 'విశాల భారతి'తో కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీరెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో ప్రతినిధి :** 'ప్రజలే నా బలం.. పార్టీ క్యాడరే నా బలగం. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు కాంట్రాక్టర్లకు వరం కాగా.. నియామకాలు కల్వకుంట్ల కుటుంబంలోనే జరిగాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ఎంతో ప్రగతి సాధిస్తుందని ప్రజలు కలలు కన్నారు. కానీ రాష్ట్రంలో, ముఖ్యంగా పాలకుర్తిలో అభివృద్ధి 'మేడిపండు సామెత'ను తలపిస్తుండడంతో ప్రజలు దొరల పాలనపై తిరగబడుతున్నారు. మంత్రి సొంత భూములు పెంచుకుంటూ, ప్రభుత్వ భూములు అమ్ముతుండడంతో ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీకి కంచుకోట. ఇక్కడ ఈ సారి అన్ని సీట్లు గెలిచి తీరుతాం. గత కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి నియోజకవర్గంలో తప్పా.. పాలకుర్తి ప్రజలకు ఒరిగిందేమీ లేదు. దయాకర్‌రావు మోసపూరిత విధానాలతో విసిగి వేసారిన ప్రజలు తన పట్ల ప్రజలు చూపిస్తున్న ఆదరణ మాటల్లో చెప్పలేనిది. అమెరికాలో ఎంతో కష్టపడి నిర్మించుకున్న వ్యాపార సామ్రాజ్యం, వందల కోట్ల రూపాయల ఆస్తులు వదులుకొని ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా.. అనుక్షణం వాళ్ల మధ్యనే ఉంటా' అంటూ పీసీసీ నేత, కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి 'విశాల భారతి'తో చెప్పుకొచ్చారు. నియోజకవర్గంలో తమ కుటుంబానికి ఉన్న క్లీన్ ఇమేజ్, గత 30 ఏండ్లుగా ఈ గడ్డ ప్రజలకు తాను స్వచ్ఛందంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు తన విజయానికి దోహదపడనున్నాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్‌పార్టీకి కార్యకర్తలే బలం**

కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడూ ప్రజా సంక్షేమాన్నే కాంక్షిస్తుంది. సోనియా గాంధీ వల్లనే తెలంగాణ సాధ్యమైందని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ప్రజలకు మేలు జరుగుతుంది. సోనియా గాంధీ ప్రకటించిన ఎంతో ఉత్తమమైన 'ఆరు గ్యారంటీ స్కీమ్స్' ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు, ప్రజాప్రతినిధులు కృషిచేస్తున్నారు. జిల్లాలో ఏ ఎమ్మెల్యేకు లేనంత ప్రజా వ్యతిరేకత దయాకర్‌రావుకు ఉంది. అది ప్రజల్లో తిరుగుతుంటే అర్థమవుతోంది. ప్రతిక్షణం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటా. వాళ్ల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటా. గత కొంత కాలంగా ప్రతి నిత్యం ఏదో ఒక ప్రాంతం నుంచి బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌పార్టీలోకి చేరుతున్నారు. స్వార్థ రాజకీయ నాయకుడు ఎర్రబెల్లి ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో పాలకుర్తిలో 'హస్తం' జెండా ఎగరేసి తీరుతా..

**క్లీన్‌ఇమేజ్, స్వచ్ఛంద సేవలే గెలిపిస్తాయి..**

బీఆర్ఎస్‌పాలనలో ఎంత నష్టపోయామో ప్రజలు తెలుసుకున్నారు. మసిబూసి మారేడు కాయచేసే కేసీఆర్ పథకాల గుట్టును అర్థం చేసుకున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో దయాకర్‌రావు నీతిలేని, విలువలు లేని స్వార్థపూరిత రాజకీయాలను ఈసడించుకుంటున్నారు. నియోజకవర్గానికి తమ కుటుంబానికి ఉన్న క్లీన్‌ఇమేజ్‌తో పాటు తాను 3 దశాబ్ధాలుగా చేస్తున్న స్వచ్ఛంద సేవలే గెలిపిస్తాయి. ఎలాంటి రాజకీయాలు చేయాలన్న లేక ముందే పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలకు స్వచ్ఛందంగా చేశాను. ప్రస్తుతం చేస్తున్నాను. నియోజకవర్గ విద్యార్థులకు కనీసం ఇంటర్, డిగ్రీ కాలేజీలు కట్టించలేని దౌర్భాగ్య మంత్రి ఎర్రబెల్లి అంటూ ఇటీవల ప్రజా చైతన్యయాత్రలో ములుగు ఎమ్మెల్యే సీతక్క కామెంట్స్‌విని ప్రజలు, యువత ఎంతో దయాకర్‌రావు అసమర్థతపై రియలైజ్ అవుతున్నారు. దళిత బంధు, బీసీ బంధు లాంటి పథకాల్లో బీఆర్ఎస్‌నాయకుల చేతివాటం, ప్రజలను ఆలోచింపజేస్తోంది. నియోజకవర్గంలో తాను 3 దశాబ్ధాల కిందనే 30 బెడ్స్‌హాస్పిటల్ కట్టిస్తే.. అది అలాగే ఉంది.. దయాకర్‌రావు పట్టించుకున్న పాపాన పోలేదు. వచ్చే ఎన్నికల్లో ఇవన్నీ తన గెలుపును ప్రభావితం చేస్తాయి.

**అభివృద్ధిలో వెనుకబడ్డ పాలకుర్తి..**

ఎర్రబెల్లి దయాకర్‌రావు 3 పర్యాయాలుగా ఎమ్మెల్యేగా, పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా ప్రాతినిథ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గం రాష్ట్రానికే రోల్‌మోడల్‌ ఉండాల్సింది పోయి.. అనేక సమస్యలతో సతమవుతోంది. దయాకర్‌రావు 'మేడి పండు' తరహా అభివృద్ధిని చూపిస్తూ ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్తూ ఎన్నికల్లో గట్టెక్కుతూ వస్తున్నారు. ఆ తర్వాత అభివృద్ధిని మరిచిపోతున్నారు. విద్య, వైద్యం ఇలా ఏ రంగం చూసినా.. అన్నీ సమస్యలే దర్శనమిస్తున్నాయి. గడప గడప కు కాంగ్రెస్‌లో ఈ విషయం ప్రస్ఫుటమవుతోంది. ప్రజల్లో ఆ ఆవేదన కనిపిస్తోంది. నియోజకవర్గంలో చాలా వరకు ఉన్న భూములను అమ్ముకొని ఆయన వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడం తప్పా.. నియోజకవర్గానికి చేసిందేమీ లేదు. డబ్బా ఇండ్లు వద్దు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ముద్దు అన్న కేసీఆర్ తొమ్మిదేళ్లలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వలేదు. ఎర్రబెల్లి కనీసం పాలకుర్తి కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదు. కమిషన్ దండుకోవడం తప్ప ఆయనకు వేరే ధ్యాస లేదు.

**రెండో స్థానం కోసమే బీఆర్ఎస్, బీజేపీల పోటీ**

జిల్లాలో అందరం కలిసి కట్టుగా పనిచేసి విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. నేనే కాదు.. అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులం గెలిచి తీరుతాం. సీఎం కేసీఆర్ నియంత అవినీతి పాలనను, దయాకర్‌రావు ఆగడాలను, స్వార్థపూరిత రాజకీయాలను గడప గడపకు వివరిస్తాం. గత కాంగ్రెస్‌ప్రభుత్వంలో పరిస్థితులు, ఎంతో ఏదో జరుగుతుందనుకున్న ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయని ప్రజలు కూడా గమనిస్తున్నారు. ఇక ఈసారి గెలిచేది కూడా వంద శాతం కాంగ్రెస్‌పార్టీయే.

**విద్య, వైద్యం ఉన్నతంగాతీర్చిదిద్దడమే నా ఆశయం**

ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నది నా ఆశయం. జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, పాలిటెక్నిక్ తదితర కాలేజీలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా.. స్కూళ్ల ఆధునీకరణ పేరుతో బీఆర్ఎస్‌ప్రభుత్వం నిధులు వెచ్చించి మింగేసింది.. తప్పా.. పాలకుర్తిలో ఏ ఒక్క స్కూల్‌కూడా పూర్తి సౌకర్యాలతో లేదు. పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు అంటూ హంగామా చేసినా.. రూరల్ ఏరియాస్ లో సమయానికి వైద్యం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

**అలసటను సైతంమర్చిపోతున్నా..**

ఈ 'గడప గడపకు కాంగ్రెస్- పల్లె పల్లెకు ఝాన్సమ్మ' కార్యక్రమంలో భాగంగా చాలా గ్రామాలు, తండాలు ఇంటింటికి తిరుగుతున్నాం. 'అమ్మా.. ఈసారి మిమ్మల్ని గెలిపించుకుంటామని ప్రజలు చెప్తుంటే.. అలసటను సైతం మర్చిపోతున్నా.. తొర్రూరు మండలం చెర్లపాలెం సహా పలు ప్రాంతాల్లో సొంత డబ్బుతో అభివృద్ధి పనులు చేపట్టాను. ఇటీవల ఆయా ఊర్లకు వెళ్లినప్పుడు మహిళలు 'అమ్మా.. మీరు ఎమ్మెల్యే కాక ముందే ఎంతో మంచి పనులు చేశారు. ఈ సారి తప్పకుండా గెలిపించుకుని మా కష్టాలు తీర్చుకుంటామని చెప్తుంటే.. నాపై వారికి ఎంత భరోసా ఉందో అర్థమైంది. తాను చేపట్టిన స్వచ్ఛంద కార్యక్రమాలతో ఎంతో లబ్ధిపొందామని పలువురు మహిళలు, యువకులు చెప్తుంటే హ్యాపీగా అనిపించింది.

## 'గడప గడపకు కాంగ్రెస్'కు ఊహించని స్పందన

ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా పాలకుర్తి టికెట్ నాదే.. గెలుపు కూడా నాదే.. గత నాలుగు రోజులుగా పాలకుర్తి నియోజకవర్గంలో 'గడప గడపకు కాంగ్రెస్-- పల్లె పల్లెకు ఝాన్సమ్మ' ప్రజా చైతన్యయాత్ర నిర్వహిస్తున్నాం. పాలకుర్తి మట్టి మనుషుల ఆత్మీయత, అభిమానం, వారు ఇచ్చే గెలుపు భరోసా వింటుంటే తనకు ఎంతో గర్వంగా అనిపిస్తుంది. నియోజకవర్గంలో 3 పర్యాయాలు గెలిచిన వెలమ దొర గారడి మాటలు, అవినీతి పాలనతో విసిగిపోయామని 'చాలు దొర– సెలవు దొర' అంటూ పాటలు పాడుతూ మరీ చెప్తున్నారు.

## ఎక్కడకు వెళ్లినా అక్కలా..అమ్మలా ఆశీర్వదిస్తున్నరు

ఇటీవల మున్సిపల్‌మంత్రి కేటీఆర్‌మాట్లాడుతూ ..ఎన్ఆర్ఐ ఝాన్సీరెడ్డి ఇలా వచ్చి అలా వెళ్లిపోతుంది అన్నారు.. పాలకుర్తి నియోజకవర్గం నా సొంత నియోజకవర్గం. రాజకీయం చేయాలనే ఆలోచన లేకముందే ఎంతో చేశా.. ఇక ఇప్పుడు గెలిచాక అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా.. ఏదైనా పని మొదలు పెడితే దాని అంతుచూసి గెలిచే దాకా వదిలిపెట్టను. అది నా నైజం. అమెరికా లాంటి అగ్రరాజ్యంలోనే తానేంటో, తన బలమేంటో నిరూపించుకున్నాను. నేను పోటీ చేస్తాను అన్న నాటి నుంచే ప్రజల మద్దతు నాకు పుష్కలంగా ఉంది. ఎక్కడకు వెళ్లినా అక్కలా.. అమ్మలా భావించి అప్యాయంగా పలుకరిస్తున్నారు. నేను నిత్యం ప్రజల్లోనే ఉంటా. నాపై విశ్వాసం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పాలకుర్తి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.



## ప్రిన్సిపాల్ కోటేశ్‌పై చర్యలు తీసుకోవాలి

- **పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**

**మహబూబాబాద్, విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, తరగతి గదుల్లోని ఫ్యాన్ కనెక్షన్ ను తీసిన ప్రిన్సిపాల్ కోటేష్ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో డి.ఈ.ఐ.ఓ సత్యనారాయణ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్సి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... కళాశాలలో మరుగుదొడ్లు సరిగా శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని అన్నారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని ఒకవైపు విద్యార్థి సంఘాల నాయకులు కొట్లాడుతుంటే దాన్ని పట్టించుకోకుండా కళాశాల క్లాస్ రూమ్ లో ఉన్న ఫ్యాన్ కనెక్షన్ ను ప్రిన్సిపాల్ తీయించడం ఏంటిదని మండిపడ్డారు. విద్యార్థులకు చదువుకోవడానికి కళాశాలలో రూమ్ కి ఆరు ఫ్యాన్లు కేటాయిస్తే అందులో కనీసం రూమ్ కి మూడు ఫ్యాన్లు కూడా నడిపించకుండా తన ఇష్టారాజ్యంగా కళాశాలలో ఉన్న లెక్చరర్ హనుమాన్ తో కళాశాల రూమ్ లో ఉన్న ఫ్యాన్ కనెక్షన్ లను తీయించడం సరికాదు అని అన్నారు. తక్షణమే ప్రిన్సిపాల్ కోటేష్ పై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిల్, భాస్కర్, గణేష్, బాబు, ప్రవీణ్, అనిల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ షాప్ ను విజయవంతం చేయండి



**నడిగూడెం, విశాలభారతి :** ఈ నెల 12 న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్లో ఉదయం 10 గంటలకు జరిగే వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్, సారంపల్లి మల్లారెడ్డి లు హాజరుకానున్నారని తెలిపారు.రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు,మండల అధ్యక్షులు,కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు, రైతులు హాజరై వర్క్ షాపు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## పథకాలతో మోసం చేసిన బీఆర్ఎస్ సర్కార్

- **భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య**

**భద్రాచలం, విశాల భారతి:** పథకం ఇప్పుడు వస్తుంది, అప్పుడు వస్తుంది అని మాయమాటలు చెబుతూ ఎన్నికల కోడ్ వచ్చేవరకు ప్రజలను మోసం చేశారనీ భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య అన్నారు. ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. ఈ పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వపు హామీలు,మోసపూరిత పథకాల పేరుతో తెలంగాణలోని పేద ప్రజలను పచ్చిగా మోసం చేశారని, తెలంగాణలోని ప్రతి పేద దళితుడికి దళిత బంధు ఇచ్చినంకే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని కేసిఆర్ అన్న మాటలు నీటి మీద రాతలు అయ్యాయని దళిత బంధు పథకాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలో అమలు చేయకుండానే ఈరోజు ఎన్నికలకు సిద్ధమయ్యాడనీ పేద ప్రజలకు డబుల్ బెడ్ రూములు ఇస్తానని అవి ఇచ్చుడు చేతగాక గత అసెంబ్లీ సెక్షన్లో కేటీఆర్ గృహలక్ష్మి పథకాం ద్వారా ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తామని చెప్పారనీ, బీఆర్ఎస్ ప్రభుత్వ మాయమాటలు నమ్మి గృహలక్ష్మి కోసం ఉన్న గుడిసెలు, పెంకుటిలను తొలగించి పథకం కోసం పడిగా పులు కాస్తూ ఈరోజు ఎన్నికల కోడ్ రావడం వల్ల రోడ్డున పడే పరిస్థితి వచ్చిందనీ ఆయన అన్నారు. ఇలా అనేక పథకాల పేరుతో దళిత, గిరిజన, మైనారిటీ, బహుజనలను బిఆర్ఎస్ ప్రభుత్వ మాయ మాటలు, మోసపూరత హామీలతో మోసం చేసిందని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, కోఆర్డినేటర్ టిపిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్,దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక అబ్బులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాస్ గౌడ్,భత్తుల తిరుపతయ్య,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము,పూజారి శీను మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత,కుమారి,ఎస్కే వసీమా, మద్దేటి జయ, పుట్ట జానకిరాని తదితరులు పాల్గొన్నారు.



## నాగటి నారాయణ సేవలు ఉపాధ్యాయ లోకం మరువలేనివి'

**రామన్నపేట, విశాలభారతి :** అగ్రశ్రేణి నాయకుడు, తొలితరం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన ఉద్యమకర్త నాగటి నారాయణ సేవలు ఉపాధ్యాయ లోకం మరువలేదని, ఆయన ఆశయాలను సాధిస్తామని, వారి ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయు ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. చక్కని విషయపరిజ్ఞానం, పరిపూర్ణమైన నాయకత్వ లక్షణాలున్న గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. రామన్నపేట మండల వనరుల కేంద్రం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు జానయ్య విజయ్ రెడ్డి ఎం ఆర్ సి సిబ్బంది భిక్షం విజయ్ పాల్గొన్నారు.

# భావ సారూప్యత గల పార్టీలతో పొత్తుకు సిద్ధం

- **సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



**నాగార్జునసాగర్, విశాల భారతి :** మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా సీపీఎం మొదటి నుండి ఖచ్చితమైన అభిప్రాయాన్ని కలిగి ఉందని, ఈ దేశానికి ప్రమాదకరమైన బిజెపి ఎదుగుదలను నిలువరించడమే సిపిఎం లక్ష్యం అని, బిజెపి, దాని అనుబంధ సంఘాల విధానాలకు, మోడీ నియంతృత్వానికి వ్యతిరేకంగా ఎవరు పని చేసినా వారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని, మాతో సారూప్యం గల పార్టీలు ఏదైనా ఉంటే వాటితో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. నిడమనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దేశంలో మోడీ పతనం ప్రారంభమైందని ఇండియా కూటమి విధానాలతో మోడీకి భయం పట్టుకుందని అన్నారు. ఇండియా అని పేరును మార్చి భారత్ పిలవాలని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అతని భయానికి ఉదాహరణ అని, ఇండియా కూటమి పేరును ఉచ్చరించడానికి భయపడుతున్నారని వారన్నారు. దేశం పేరు మారిస్తే దేశ ప్రజల బతుకులు మారవని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం హర్షనీయమైనప్పటికీ అమలు కు కాలయాపన సరైనది కాదని ఆయన అన్నారు. ఈ బిల్లు పేరుతో మహిళల్లో సానుభూతి పొందాలని ఆలోచన, దాని అమలులో చిత్తశుద్ధి లేకపోవడం దేశ ప్రజలు గమనిస్తున్నారని,దేశంలో జన గణన తో పాటు కుల గణన జరగాలని ఆయన అన్నారు.గతంలో తెలంగాణలో కూడా బిజెపి పాగా వేసి అధికారంలోకి రావాలని కుట్రలు చేసిందని, దానిని కమ్యూనిస్టులు అడ్డుకున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడిన కేసీఆర్ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారని, మా వైఖరిలో మార్పు లేదని స్పష్టం చేశారు. బిజెపికి అనుకూలంగా ఇప్పుడు కేసీఆర్ మాట్లాడుతున్నారని, ఎన్డీఏ అధికారంలోకి వస్తే మా భాగస్వామ్యంతోనే సాధ్యమనే మాటలు టిఆర్ఎస్ పార్టీ మంత్రులనోట వింటున్నామని, ప్రజలు ద్వంద వైఖరిని గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇండియా కూటమిలోని ప్రధాన భాగస్వామి అయిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో బిఆర్ఎస్ బెంబేలు ఎత్తు తుందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విమర్శించడం తప్ప బి ఆర్ఎస్ కొత్తగా హామీలు ఇవ్వలేకపోతుందని, దీనికి కారణం గతంలో ఇచ్చిన హామీలే అమలు చేయలేకపోయారని అన్నారు. సిపిఎం దేశవ్యాప్తంగా ఇండియా కూటమితో కలిసి పనిచేస్తుందని, తెలంగాణలో పార్టీ నిర్ణయించుకున్న స్థానంలో పోటీలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశైలం, చినపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, ఎండి హషం, జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు, ఎండి సలీం, కొండేటి శ్రీను, అవుతా సైదులు, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, కత్తిలింగారెడ్డి, కుర్ర శంకర్, కోమండ్ల గురువయ్య, మలికంటిv చంద్రశేఖర్, వింజమూరు శివ, ఆకారపు నరేష్, ఇంజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి

- **ఇంటి ఇంటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు..**

**జఫర్ గడ్, విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలో, అలియాబాద్, వడ్డే గూడెం గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపుర్ ఇన్చార్జి శ్రీమతి సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరవేస్తూ గ్రామ ప్రజలకు, మహిళలకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో జఫర్గడ్ మండల ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు నూకల ఐలయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి,జిల్లా కిసాన్ సెల్ కోఆర్డినేటర్ సత్య నారాయణ రెడ్డి,మైనారిటీ మండల అధ్యక్షులు ముక్తర్ ఆలీ,మండల ఉపాధ్యక్షులు నచర్ల యాదగిరి,తీగారం ఉప సర్పంచ్ కలకోట అనిల్, యువజన నాయకులు రడపాక డానియల్ మహారాజ్,కుక్కల ఎల్లయ్య, కాట కుమార స్వామి, సముద్రాల సారంగం, గ్రామ శాఖ అధ్యక్షులు మంచోజు యాదగిరి, మామిడి శ్రీనివాస్ యువజన నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు




## ఘనంగా ఎమ్మెల్యే భగత్ జన్మదిన వేడుకలు

- **భారీ ర్యాలీ గజమాలతో స్వాగతం**
- **తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు**

**నల్లగొండ, విశాల భారతి:** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలని ఘనంగా నిర్వహించారు. హలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటారు. అనంతరం రామాలయం, ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. రామాలయం నుంచి బయలుదేరిన ఎమ్మెల్యే భగత్ కి భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదారి పై ర్యాలీగా బయలుదేరి లక్ష్మీ నరసింహ స్వామి గార్డెన్ కు చేరుకొని కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెప్పడానికి పెద్ద ఎత్తున నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్ రెడ్డి, జడ్పీటీసీ అబ్బిడి కృష్ణా రెడ్డి, రాష్ట్ర నాయకులు సాధం సంపత్ కుమార్ ఎంపీపీలు మంచికంటి వెంకటేశ్వర్లు, బొల్లం జయమ్మ, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్లు,పట్టణ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలు



**తిరుమలాయపాలెం, విశాల భారతి:** కేంద్రం ఎన్నికల సంఘం ఎలక్షన్ కోడ్ ప్రకటించిన నేపథ్యంలో తిరుమలాయపాలెం ఎస్సై వరాల శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేపట్టారు ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి పై వచ్చే ప్రతి వాహనాన్ని ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి పై మండల పరిధిలోని దమ్మాయిగూడెం సమీపంలో ఆయన పరిశీలించి తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఐ వరాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎల్.వెంకటేశ్వర్లు, మల్సూర్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే భగత్ కి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ఎమ్మెల్యేలు

**నల్లగొండ,విశాలభారతి:** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ తన జన్మదినం సందర్భంగా విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్, పైళ్ల శేఖర్ రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్,చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ల సమక్షంలో కేక్ కటింగ్ చేసి రాబోయే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## న్యాయం ఎప్పటికైనా గెలుస్తుంది

- **కరివిరాల సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ**



**నడిగూడెం, విశాల భారతి:** తనపై తప్పుడు ఆరోపణలు చేసి చెక్ పవర్ రద్దు చేయడంతో హైకోర్టును ఆశ్రయించడంతో చెక్ పవర్ ను వెంటనే పునరుద్ధరించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు నడిగూడెం మండలం కరివిరాల గ్రామ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ ఎలాంటి అవినీతి ఆరోపణలు తనపై రాకపోయినా కావాలని కక్షగట్టి సెప్టెంబర్ 29 2023న చెక్ పవర్ రద్దు చేసి రద్దు చేసిన ఉత్తర్వులను ఈనెల 3న నాకు అందజేయగా తప్పుడు ఫిర్యాదులతో చెక్ పవర్ రద్దు చేయడంను సవాల్ చేస్తూ ఈనెల 4 న హైకోర్టును ఆశ్రయించగా సర్పంచ్ కి చెక్ పవర్ ఇవ్వాలని ఈనెల 6వ తేదీన హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. సదర్ ఉత్తరుల తీర్పు కాపీని మంగళవారం మండల పంచాయతీ అధికారికి అందజేసినట్లు తెలిపారు. తీర్పు కాపీలను జిల్లా అధికారులకు అందజేస్తానని తెలిపారు. జిల్లా, మండల అధికారులు తప్పుడు ఆరోపణలతో నాపై అక్రమంగా కేసులు పెట్టి, మానసికంగా ఇబ్బందులకు గురుసేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కోర్టు తీర్పు ఇవ్వడంతో సర్పంచ్ ఆనందం వ్యక్తం చేశారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందన్నారు.




## బేకరీ ఉత్పత్తుల తయారీ విధానంపై ప్రాక్టికల్ సెషన్

- **కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బి. లవకుమార్**

**గరిడేపల్లి, విశాల భారతి :** బేకరి ఉత్పత్తుల తయారీ విధానంపై ప్రాక్టికల్ సెషన్ నిర్వహించినట్లు కెవికే ఇంఛార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. లవకుమార్ తెలిపారు.మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసర్చ్ మేనేజ్మెంట్ (నారమ్)హైదరాబాద్ వారి ఆర్థిక సహాయంతో ఉపప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ కులాలకు చెందిన మహిళలకు చిరుదాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారిపై 6 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్విస్తున్నట్లు తెలిపారు.బేకరి ఉత్పత్తులు ఆధునిక జీవన శైలిలో ముఖ్యమైన భాగం అయినందున ప్రతి ఒక్కరూ చిరుధాన్యాల తో బేకరీ ఉత్పత్తులను నిపుణుల ద్వారా శిక్షణను తీసుకుని దీని ద్వారా లబ్ది పొందాలని సూచించారు అనంతరం బేకరి నిపుణుడు సి.హెచ్.నాగభూషణం చిరుధాన్యాల తో వివిధ వంటకాలు చేసుకుని తినటం ద్వారా మంచి పోషక ఆహారం తో పాటుగా స్వయం ఉపాధిగా కూడా పొందవచ్చని తెలియజేశారు.ఈ రోజు శిక్షణ లో భాగంగా బేకరి ప్రొడక్ట్స్ అయిన కేక్,బిస్కెట్స్,దిల్ పసందులను తయారు చేసి చూపించారు.బేకింగ్ అనే ప్రక్రియ ద్వారా ఓవెన్లో చేసే తయారీ విధానం గురించి తెలియచేశారు. మూడవ రోజు బేకరి ఉత్పత్తుల తయారీ విధానంపై ప్రాక్టికల్ సెషన్ నిర్వహించి,చిరుధాన్యాలు, వాటి ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే లాభాల గురించి కేవీకే,గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి తెలిపారు. చిరుధాన్యాల తో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ చేసుకొని మార్కెటింగ్ చేపట్టడం ద్వారా యువతులు స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు,25 మంది యువతులు తదితరులు పాల్గొన్నారు

# డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం

■ **బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్ రావు**




**తొర్రూరు, విశాల భారతి:** డబుల్ ఇంజన్ సర్కారు తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్ రావు తెలిపారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో రాం చందర్ రావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో బీజేపీ క్రియాశీల పాత్ర పోషించిందని, కానీ కేసిఆర్ కుటుంబం మాత్రమే తెలంగాణ తెచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ ప్రపంచంలో అగ్ర దేశాల సరసన చేర్చారని తెలిపారు. భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని, ఢిల్లీ వేదిక గా జి20దేశాల సదస్సు కు మోడీ నాయకత్వం వహించి ఆ దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ సర్కారు ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కారు ఉండడం వల్ల ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా సాగుతుందన్నారు.ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్ రావు సంతలో పశువులను కొన్నట్లు పక్క పార్టీ వాళ్ళను కొనుక్కోవడం సిగ్గుచేటని, నైతిక విలువలు లేకుండా కేవలం అధికారమే పరమావధిగా రాజకీయాలు చేస్తున్నాడన్నారు. విచ్చలవిడిగా డబ్బు, మద్యం, ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు దుష్ట రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, కౌన్సిలర్ కొలుపుల శంకర్, నాయకులు అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, నడిగడ్డ ఉపేందర్, జలగం రవి తదితరులు పాల్గొన్నారు.




# ఒత్తిడి లేని విద్య అందించడమే లక్ష్యం

■ **జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయ**

**తొర్రూరు, విశాల భారతి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒత్తిడి లేని విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి తనిఖీ చేశారు. కళాశాల రికార్డులు, అధ్యాపకుల బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు తప్పకుండా సమయ పాలన పాటించాలని సూచించారు. విద్యార్థులకు సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు. అధ్యాపకులు విద్యార్థుల యొక్క సందేహాలను నివృత్తి చేస్తూ,ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులలో ఉతీర్ణత పొందే విధంగా ప్రతి అధ్యాపకుడు పాటుపడాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ మొదటి సంవత్సరం లో ఇంగ్లీష్ ప్రాక్టికల్ కు 20 మార్కులు,థియరీకి 80 మార్కులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. నారాయణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యే మొండి వైఖరి విడనాడాలి

■ **కాంగ్రెస్ పార్టీ గిరిజన సంఘం నాయకులు**

**బయ్యారం, విశాల భారతి:** బయ్యారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మహబూబాబాద్ జిల్లా వైస్ చైర్మన్ భానోతు రాము నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తమ్మిశెట్టి రాందాస, గిరిజన సంఘం నాయకులు భూక్య రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భానోతు సుధాకర్ నాయక్, లు మాట్లాడుతూ..... 2018వ సంవత్సరం బానోతు హరిప్రియ నాయక్ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్నటువంటి హరిప్రియ నాయక్ బయ్యారం మండల వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు కుల సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు వాళ్ల భుజాలపై ఎత్తుకొని ఇల్లందు ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగింది కానీ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పార్టీ మారనని శబదం చేసి తర్వాతనే పార్టీ మారి ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఇల్లందు నియోజకవర్గానికి ఏ కులాలకైనా న్యాయం జరగలేదు బయ్యారం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పలుమార్లు ఆమె దృష్టికి తీసుకెళ్లిన కూడా ఒక పనులు కూడా చేయలేదు మేము గత ఐదు సంవత్సరాలుగా ఆత్మ అభిమానంతో 29 గ్రామపంచాయతీల సర్పంచులు వారి గ్రామపంచాయతీలో ఇచ్చేటటువంటి దళిత బంధువు కావచ్చు గృహలక్ష్మి కావచ్చు బీసీ బందు కావచ్చు మరియు ఇతర పథకాలు కావచ్చు గ్రామ పంచాయతీ సర్పంచ్లు మరియు గ్రామ పెద్దమనుషుల ప్రమేయం లేకుండా వారి ఇష్టానుసారంగా గరీబోలను పేదోళ్లను చూడకుండా ధనవంతులకే పథకాలు కట్టబెడుతున్నారు వారి వెనకాల తిరిగే నాయకుల ఒక్కొక్క ఇంట్లోనే ముగ్గురికి గృహ లక్ష్మీ పథకం కేటాయించినారు ఇది న్యాయమేనా హరిప్రియ నాయక్ ఉంటే ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరగదు పేదవాళ్లు పేదవాళ్లగనే ఉండాలి అనేది హరిప్రియ లక్ష్యం ఇల్లందు నియోజకవర్గ ప్రజలారా ఇకనైనా మేలుకోండి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుదాం ఈ కార్యక్రమంలో వెంకట్రాంపురం సర్పంచ్ బానోతు నీలమ్మ, బాల్య తండ సర్పంచ్ బానోతు లక్ష్మీ, జగత్రావుపేట సర్పంచ్ కారం భాస్కర్, తగిర సత్తి రెడ్డి, చల్లా కృష్ణ, మందనపు వెంకన్న, వల్లల వెంకన్న, జక్కుల దేవేశ్వరరావు, ఇస్లావత్ అభిరాం నాయక్, విక్రమ్ నాయక్, కుమార్, ఆంగోతు శ్రీను నాయక్, రవీందర్ నాయక్, మంజీవ నాయక్, భానుతు రంజిత్, నాయక్ అరుణ్ నాయక్, ఆదిత్య నాయక్, కళ్యాణ్ నాయక్, భీముడు నాయక్, భాస్కర్ నాయక్, అఖిల్ నాయక్, వివిధ గ్రామ ప్రజల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న తమ్మి మధు

**పాలకుర్తి, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ జనగామ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా పాలకుర్తి మండలం ఎలమ్మ గడ్డ తండా ఎం.పి.పీ.ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న తమ్మి మధు కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు తనదైన శైలిలో విద్యన భ్యాసిస్తూ విద్యావంతులుగా తీర్చిదిద్దుతు ఎన్నో సేవలందించినందుకు గానూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అధికారుల చేతుల మీదుగా సన్మానం స్వీకరించి అవార్డు పొందారు.

# బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్ గజానంద్ సస్పెండ్

**తొర్రూరు, విశాల భారతి:** బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ నర్కుటి గజానంద్ ను సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ కమిటీ నాయకులు తెలిపారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వివరాలు వెల్లడించారు. పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించి, క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కౌన్సిలర్ ను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 8వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన



గజానంద్ తరువాతి రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.



# ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స

■ **డాక్టర్ సింధు ప్రియా**

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండలంలోని సింగరాజపల్లి గ్రామంలో గోపాలమిత్ర కేంద్రంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగినది. శిబిరానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సింధు ప్రియా పాల్గొన్నారు .ఈ శిబిరంలో 76 పశువులకు గర్భకోశావ్యాధులకు చికిత్సలు చేసారు.మరియు 8 పశువులకు కృత్రిమ గర్భధారణ చేయడం జరిగినది. ఇట్టి శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ సింధు ప్రియా గారు మాట్లాడుతూ గ్రామంలోని పాడి రైతులందరూ సరైన సమయంలో పశువుల ఎద లక్షణాలు గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని కోరినారు. అదేవిధంగా దూడలకు నట్టల నివారణ మందులు ప్రతి నెల వేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఇట్టి శిబిరానికి గోపాలమిత్ర జిల్లా సూపర్వైజర్ ఏ జైపాల్ రెడ్డి ఎల్ఎస్ఏ పి శ్రీనివాసు, సిబ్బంది పి సురేందర్, గోపాల మిత్రులు ఎండి యాకూబ్ పాషా, పి శోభన్ బాబు, మరియు పాడి రైతులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

■ **ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్..**

**ముషీరాబాద్,విశాల భారతి:** సమాజ సేవకు ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. ముషీరాబాద్ కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు టి సోమన్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ, ఎన్నారై సునీల్, ముచ్చకుర్తి ప్రభాకర్ హాజరై జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ కరోనా వరదలు వచ్చిన సందర్భాల్లో పేదలకు బాధిత కుటుంబాలకు సోమన్ అండగా నిలిచారని అన్నారు. ప్రతి కార్యకర్త సేవా భావాన్ని అలవర్చుకొని పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నర్సింగ్ ప్రసాద్, ఆకుల అరుణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, శివ ముదిరాజ్, దీన్ దయాల్ రెడ్డి, శ్రీధర్ చారి, బల్ల ప్రశాంత్, రాజు, వీరేష్, సాంబశివరావు, రజని తదితరులు పాల్గొన్నారు



# అధైర్యపడొద్దు అండగా ఉంటా

■ **వడ్త్య దేవేందర్ నాయక్**

**దేవరకొండ, విశాలభారతి:** దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ యువజన నాయకుడు బద్రిసాయి అనారోగ్య కారణాలతో దేవరకొండ పట్టణంలోని సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ బద్రి సాయిని పరామర్శించారు.అనంతరం వైద్యులతో చర్చించి సాయి ఆరోగ్య పరిస్థితిని త్వరగా కోలుకోవడానికి మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు. అవసరమైతే ప్రత్యేక వైద్య నిపులను సంప్రదించమని సలహా ఇచ్చారు. అదే విధంగా బద్రి తల్లిదండ్రులు, స్నేహితులతో మాట్లాడి అధైర్యపడొద్దని ఆపదలోవున్న ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దేవేందర్ నాయక్ తో బొడ్డుపల్లి ఆంజనేయులు, ఇప్పలపల్లి నాగార్జున తదితరులు ఉన్నారు





# ప్రజలు పోలీసు వారికి సహకరించాలి

■ **మణుగూరు సీఐ రమాకాంత్**

**మణుగూరు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరియు డిఎస్పి మణుగూరు పర్యవేక్షణలో మణుగూరు పోలీసులు పట్టణంలో వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న మరియు నంబర్ కనిపించకుండా చేసి తిరుగుతున్న మరియు పట్టణంలో వైట్ లైన్ దాటి రోడ్ల పైన పార్కింగ్ చేసిన వాహనాలను గుర్తించి సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరుగుతుందని మణుగూరు సిఐ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనుటకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని మంగళవారం నుంచి ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని అన్నారు. కావున వాహనదారులు అందరూ తమ తమ వాహనాలకు అన్ని రకాల డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్



సంబంధిత పేపర్లు సరిగ్గా ఉండేలా చూసుకావాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మణుగూరు పోలీసు వారికి సహకరించాల్సిందిగా వారు తెలియజేశారు.

# కారును బొంద పెట్టే రోజులు దగ్గర పడ్డాయి

**నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా వంశీ**

**విశాలభారతి,అమనగల్లు:** కల్వకుర్తి నియోజకవర్గంలో తన ఎమ్మెల్యే పదవి కాలంలో జరిగిన అభివృద్ధి, అధికారి పార్టీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో తన ఐదేళ్ల పదవీకాలంలోజరిగిన అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని ఎమ్మెల్యే సిద్ధమైతే చర్చకు రావాలని ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్ రెడ్డి సవాల్ చేశారు. మంగళవారం ఆమనగల్లు మండలం అయ్య సాగర క్షేత్రం సమీపంలో జరిగిన కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ నాయకుడి నని పదే పదే చెప్పుకునే ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో, డబ్బులలో తనకంటే గొప్ప వాడు కావచ్చునని తప్ప బీసీల కోసం ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ పై తాను అసెంబ్లీలో చర్చించానని ఎమ్మెల్యేకు బీసీల పై చిత్తశుద్ధి ఉంటే సీఎంతో చర్చించి సబ్ ప్లాన్




అమలు చేయించాలని సవాల్ చేశారు. కూతురును సర్పంచ్ చేయడం కోసం వెల్జాల్ మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయని అసమర్థ ఎమ్మెల్యే అని దుయ్యబట్టారు. ఓట్ల కోసం పేపర్లపై అభివృద్ధి పనులు చూయిస్తున్నారని ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పాడి రైతులకు లీటర్ కు నాలుగు రూపాయల ప్రోత్సాహకాన్ని ఎందుకు ఇప్పించలేదో ఎమ్మెల్యే చెప్పాలని సవాల్ చేశారు. కల్వకుర్తిలో కాంగ్రెస్ కతం అయిందని డిపాజిట్ రాదని చెబుతున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీకి 31 వేల సభ్యత్వం ఉందని ఎన్టీఆర్ ను ఓడించింది కాంగ్రెస్ అని గుర్తుంచుకోవాలని హితావు పలికారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో, కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ప్రతి కార్యకర్త విజయంలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి వెనుకబడిందని అభివృద్ధి పై బిఆర్ఎస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేకపోవడంతో పార్టీ మారానని, పదవి కోసం కాదని ఎమ్మెల్సీ పదవినీ వదులుకుంటానని చెప్పారు .బాలాజీ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ నినాదం ఏ ఒక్కరి సొత్తు కాదని బిఆర్ఎస్ నిరంకుశ పాలన, ఏకపక్ష నిర్ణయాలను జీర్ణించుకోలేక తాను పార్టీ మారానని కొందరు పనిగట్టుకుని కేటీఆర్ కోవర్ట్ అని ప్రచారం చేయడం బాధాకరమన్నారు. కారును బొంద పెట్టే రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. సమావేశంలో ఎంపీపీలు కమ్లి, అనిత, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు నరసింహారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్టీసి బస్సులో ప్రయాణించిన కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ వేల్పూర్ X రోడ్ నుండి కమ్మర్ పల్లి వరకు ఆర్టీసి బస్సులో ప్రయాణించి మహిళా ప్రయాణికులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని వివరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను వివరించి,ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కసిరెడ్డి రాకతో రెండుగా చీలిన కాంగ్రెస్

- స్వలాభం కోసం పార్టీలు మారుతున్న వ్యక్తులకు టికెట్లా.
- పార్టీ జెండా మోయని వారి కోసం పనిచేయం
- నియోజకవర్గంలో రోజురోజుకు పెరుగుతున్న సుంకిరెడ్డి మద్దతు



**అమనగల్లు,విశాలభారతి:**కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా మోయని నాయకులకు అధిష్టానం అధిక ప్రాధాన్యత ఇవ్వడంపట్ల కాంగ్రెస్ కార్యకర్తలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాల నుండి సైలెంట్ గా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాకతో జోష్ పెరిగింది. సంవత్సరం నుండి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ డిక్లరేషన్ లను వివరిస్తూ బలోపేతానికి కృషి చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఆర్ఎస్ పార్టీలో టికెట్ ఆశించి భంగపడిన ఎమ్మెల్సి కసిరెడ్డి నారాయణ రెడ్డి స్వలాభం కోసం చేరారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. అలాంటి వ్యక్తులకు అధిష్టానం టికెట్లు కేటాయించవద్దని, దరఖాస్తు చేసుకున్న వారికి టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. కసిరెడ్డి కాంగ్రెస్ లో చేరికతో బిఆర్ఎస్లో మాదిరిగా వర్గ విభేదాలు ఏర్పడుతున్నాయని ఎప్పటినుంచో ఏకతాటిపై నడుస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను కసిరెడ్డి రాకతో వర్గపోరు మొదలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆహ్వానం అందలేదని, పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం సరైంది కాదని, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తుంటే పార్టీ పదవుల నుండి తొలగిస్తున్నడం దేనికి సంకేతం అని మెజారిటీ నాయకులు అభిప్రాయ పడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలు నేడు నిర్వహించిన సమావేశనికి పిలవాలని గుర్తుకు రాలేదా అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాము పార్టీ కోసం పనిచేస్తున్నామని వ్యక్తుల కోసం పనిచేయటం లేదని,కార్యకర్తల అభిప్రాయం మేరకు సర్వేలు నిర్వహించి అభ్యర్థిని ప్రకటించాలని కార్యకర్తల నిర్ణయానికి వ్యతిరేకంగా అభ్యర్థిని ప్రకటిస్తే పని చేయాలేమని కరాకండిగా తేల్చేస్తున్నారు.



## బోదన్ ఏమ్మెల్యే షకీల్ చిత్రపటానికి పాలాబిషేకం చేసిన నాళేశ్వర్ ఎత్తిపోతల పాలకవర్గం

**ఆర్మూర్,విశాలభారతి:** నవిపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలోని ఎత్తిపోతల పథకం యొక్క ట్రాన్స్ పార్మర్ పిడుగు పాటుకు గురై చేడిపోవడంతో,లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయకపోవడంతో పంట పోలాలు దెబ్బతింటున్నాయి, ఎలాగైనా రైతులను ఆదుకోవాలని లిఫ్ట్ చైర్మన్ పుప్పాల బోజన్న, బోదన్ ఏమ్మెల్యే దృష్టి కి తిసుకుపోవడంతో, ఏమ్మెల్యే వేంటనే స్పందించి,500 కే.వి ట్రాన్స్ పార్మర్ ను ఆందించడం జరిగిందని,సకాలంలో రైతులకు ఆండగా నిలిచి,పంట పోలాలు దేబ్బతినకుండా ఆదుకున్నా షకీల్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతు ఈ రోజు లిఫ్ట్ ఇరిగేషన్ పాలకవర్గం ఆద్వర్యంలో పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ చైర్మన్ పుప్పాల బోజన్న,సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,యం.పి టి.సి శ్యామల,బి ఆర్ యస్ పార్టి నాయకులు ఆర్మూర్ శ్రీనివాస్,తోట పోతన్న,సాయరేడ్డి,గంగాదర్,పోతన్న, శ్యామ్,పాలకవర్గ సభ్యులు సాయిలు,నవిన్, గంగాదర్, రైతులు గణేష్,ఆమన్,రాజేశ్వర్,సురేష్,పోశేట్టి,మహేష్,రఘు,శేఖర్,నరేష్,తదితరులు పాల్గోన్నారు

## గల్ఫ్ కార్మికుల పేర్లు రేషన్ కార్డు నుండి తొలగించవద్దు



**బాల్కొండ,విశాలభారతి:** గల్ఫ్ దేశాల్లో పనిచేసే వలస కార్మికుల పేర్లు రేషన్ కార్డుల నుండి తొలగించవద్దని బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం బాబానగర్ గ్రామానికి చెందిన ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ బహరేన్ శాఖ అధ్యక్షుడు తోట రమేష్ పటేల్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈకేవైసీ ప్రక్రియలో గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక మినహాయింపు ఇవ్వాలని కోరారు.రేషన్ కార్డులో పేరు లేకపోతే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, బీసీ బంధు,దళిత బంధు తదితర అన్ని సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్ కార్డుల్లో గల్ఫ్ కార్మికుల పేర్లు కొనసాగించాలని ఆయన కోరారు. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం భారత్ కు పంపిస్తున్నారు. వీరి త్యాగాన్ని,కష్టాన్ని గుర్తించి ప్రభుత్వాలు పెద్ద మనసుతో వ్యవహరించాలని ఆయన కోరారు.



## ఉచిత చేప పిల్లలు పంపిణిని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి

**పంపిణీలో ఎఫ్ డిఓ విజేయ్ కిరణ్ కర్.**

**సైదాపూర్,విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పథకాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కరీంనగర్ జిల్లా మత్స్య అభివృద్ధి అధికారి విజయ్ కిరణ్ కర్ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల కార్యక్రమాన్ని మండల కేంద్రంలో సమ్మక్క గుట్ట వద్ద మత్స్య అభివృద్ధి అధికారి విజయ్ కిరణ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చెప పిల్లల కార్యక్రమము సంతోష దాయకంగా ఉన్నప్పటికీ,ఉచిత చెప పిల్లలకు బదులు సంఘాలకు నగదు బదిలీ చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల అభివృద్ధి కోరుకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వాలు ఎప్పుడూ మత్స్యకారుల గురించి ఆలోచించలేదని, సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలు ప్రవీణ్ మత్స్యశాఖ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ మంజుల,ఫీల్డ్ మాన్ రాజు,రాధా, మత్స్య పరిశ్రమిక సహకార సంఘాల అధ్యక్షులు నెల్లి రాములు,పలు గ్రామాల సొసైటీ అధ్యక్షులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

**బాల్కొండ,విశాలభారతి:** గంజాయి విక్రయదారులను పట్టుకున్నట్లు భీమ్‌గల్ ఎస్సై హరిబాబు తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు...నిజామాబాద్ జిల్లా సీపీ వి.సత్యనారాయణ,అడిషనల్ డీసీపీ ఎస్.జయరాం, ఆర్మూర్ ఏసీపీ జగదీశ్ చందర్ ఆదేశాల మేరకు ఎన్నికల నేపథ్యంలో సీఐ వెంకటేశ్వర్లు ఉత్తర్వుల మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండగా బడా భీంగల్ ఎల్లమ్మ ఆలయ సమీపంలో నలుగురు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం వచ్చింది. అక్కడికి పెట్రోలింగ్ సిబ్బంది రాజ్ కుమార్,రంజిత్,దయానంద్ తో కలిసి వెళ్లగా గంజాయి విక్రయిస్తున్న వారు కనిపించారు. నిజామాబాద్ ముస్తాక్ పుర కు చెందిన షేక్ సాదుల్ల,డిచ్ పల్లికి చెందిన మేకల రమేష్, సయ్యద్ హుస్సేన్, దర్పల్లి మండలం దుబ్బాక గ్రామానికి చెందిన పిప్పర రాజేష్ గౌడ్ లను పట్టుకున్నారు. వీరి నుండి 15 వేయిల విలువగల 6 వందల గ్రాముల గంజాయి,నాలుగు సెల్ ఫోన్ లు టీఎస్ 16 ఈయూ 9578 నెంబర్ గల హీరో ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని,గంజాయి విక్రయిస్తున్న నలుగురిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.నిందితులు నలుగురు నిజామాబాద్ కు చెందిన యునుస్ నుండి గంజాయి కొనుగోలు చేసి యువతకు ఎక్కువ ధరకు విక్రయించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. గంజాయి నిందితులను పట్టుకున్న ఎస్సై హరిబాబుతో పాటు పెట్రోలింగ్ లో పాల్గొన్న సిబ్బందిని సీఐ వెంకటేశ్వర్లు అభినందించారు.

## కార్యకర్తల అభిప్రాయం మేరకు టికెట్ కేటాయించాలి



**స్వలాభం కోసం జెండా మోయని వారికి టికెట్టు కేటాయించవద్దు**

**విశాలభారతి,అమనగల్లు:**
కల్వకుర్తి కాంగ్రెస్ టికెట్ కార్యకర్తల అభిప్రాయం మేరకు ల్ కేటాయించాలని నాయకులు రాఘవేందర్ రెడ్డి అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తలకొండపల్లి లో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ..
కష్టకాలంలో పార్టీకి అండగా ఉండి బలోపేతానికి కృషి చేశానని చెప్పారు. స్వలాభం కోసం జెండా మోయని వారికి టికెట్టు కేటాయించవద్దని కోరారు. పార్టీ గ్రాఫ్ చూసుకొని మారిన నాయకులను టికెట్ ఇస్తే సర్వేలు అని ,అప్లికేషన్స్ అప్లై అని ఎందుకు తీసుకున్నారన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకుల,కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేల నిర్ణయాలు తీసుకొని కార్యకర్తలను కష్టాల్లోకి నెట్టొద్దన్నారు. సీనియర్ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ...పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అని...
పూర్తి నైరాశ్యంలో ఉన్న పార్టీకి ప్రాణం పోసినా నాయకుడు అన్నారు ..కార్యకర్తల ప్రతి ఆపదలో తోడున్న నాయకుడు అని పేర్కొన్నారు.. పార్టీ అధిష్టానం కార్యకర్తల అభిప్రాయాలను తీసుకొని టికెట్ కేటాయింపులో పునరాలోచించుకోవాలి అని గెలిచే సీటును కోల్పోవద్దని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు...ఈ కార్యక్రమంలో..వివిధ గ్రామాల కార్యకర్తలు,నాయకులూ,సర్పంచులు, యంపిటిసి లు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల ఎన్ యూఐ,యూత్ కాంగ్రెస్,ఎస్టీ సెల్, ఎస్సీ సెల్, బిసి సెల్ నాయకులు మరియు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సైదాపూర్ ఎన్నికల ప్రచారంలో పొన్నం ప్రభాకర్

**సైదాపూర్,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేన్ కమిటీ చైర్మన్ కరీంనగర్ మాజీ ఎంపి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ మంగళవారం రోజు ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్నింగ్ వాక్ లో భాగంగా సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరినీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్ట నున్న హామీలను ప్రజల అందరికీ తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలో కి వచ్చేలా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ గుండారం శ్రీనివాస్ పంతంగి రవీందర్ వీరగోని శంకర్ అనగోని మహేష్ పెరుమాండ్ల వెంకటేష్ వీరగోని శ్రీనివాస్ పంతంగి రమేష్ కాశపాక అనిల్ పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల ఫ్లెక్సీలకు ఎన్నికల కోడ్ వర్తించదా




**శామీర్ పేట్, విశాలభారతి:**
మేడ్చల్ జిల్లా, శామీర్ పేట్ మండల పరిధిలోని అలియాబాద్ చౌరస్తా వద్ద రాజకీయ నాయకుల ఫ్లెక్సీ బోర్డులు మనకు అందరికీ దర్శనమిస్తున్నాయి. ఎన్నికల కోడ్ లో ఇలా రాజకీయ నాయకుల పోస్టర్లు ఫ్లెక్సీలు పెట్టవచ్చా అని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ రాజకీయ నాయకుల ఫ్లెక్సీ బోర్డులు అలానే పెట్టి ఇప్పటికి తొలగించకపోవడంతో అధికారులు ఏం చేస్తారని విమర్శలు వస్తున్నాయి.



## ప్రధానోపాధ్యాయుల సమావేశం

**ముస్తాబాద్,విశాలభారతి:** మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంను మంగళవారం మండల విద్యాధికారి భూక్య బన్నాజీ నిర్వహించారు. ప్రతి పాఠశాల విద్యార్థుల యొక్క సమగ్ర వివరాలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు డైస్ ప్లస్ ఆన్లైన్ పోర్టల్ నందు తప్పనిసరిగా పొందుపరచాలని సూచించారు. అలాగే ఇప్పటివరకు జరిగిన పరీక్ష ఫలితాలను కూడా ఆన్లైన్లో పొందుపరచడం పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్య బన్నాజీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురభి రాధా కిషన్ రావు, రాజిరెడ్డి, రవీందర్, లక్ష్మణ్, సుధాకర్, సత్యం, ప్రభాకర్ రెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఎంఆర్సిసి సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గట్టు శ్రీనివాస్ ఎన్నిక

- నూతన కమిటీని అభినందించిన జడ్పీటిసి రవీందర్
- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు.

**చిగురుమామిడి,విశాలభారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గట్టు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం సహకార సంఘం భవనంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా గట్టు శ్రీనివాస్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా బోల్లి రాజయ్య,కార్యదర్శిగా కూన ముత్తయ్యలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కర్ణన్ కుమార్ ప్రకటించారు.నూతనంగా ఎన్నికైన సహకార సంఘం కమిటీ సభ్యులను చిగురుమామిడి జడ్పీటిసి గీకురు రవీందర్ శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పీటిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినిగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. ముదిరాజుల అందరూ కలిసికట్టుగా సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. నూతన కమిటీ సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కూన వెంకటేశం,కన్నం కనకయ్య,కూన బాలయ్య,బరిగెల లక్ష్మణ్,కూన సంపత్ కుమార్,గట్టు బాబు, ముదిరాజ్ కుల సభ్యులు గట్టు వెంకటస్వామి,బొల్లి శ్రీనివాస్, ఎర్రోళ్ల పోశయ్య, బరిగేల కనకయ్య, బరిగెల సమ్మయ్య, ఎర్రోళ్ల మల్లయ్య,గట్టు ప్రశాంత్, దైవాల సమ్మయ్య, పెసరు రాజయ్య,బొల్లి మల్లేశం,అన్నవేని ఆంజనేయులు,బరిగెల రాజయ్య, గట్టు బాలయ్య,గట్టు రంజిత్,నూనె కుమార్,కూన అశోక్,తదితరులు పాల్గొన్నారు.



## మాతృభూమిని కాపాడేందుకు లక్షల మంది త్యాగాలు చేశారు : సంగప్ప

**నారాయణఖేడ్,విశాలభారతి:**ఈ మట్టి కోసం అమరులైన లక్షల మంది త్యాగాలు భవిష్యత్తు తరాలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని సంగప్ప అన్నారు. నారాయణఖేడ్ లో "మేరా దేశ్ మేరా మాటీ" కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా సంగప్ప మాట్లాడుతూ ఈ దేశం కోసం లక్షల మంది ప్రాణ త్యాగాలు చేశారని, వాళ్ళ త్యాగాలు భావితరాలు గుర్తుంచుకునేలా కేంద్ర ప్రభుత్వం ఒక స్మృతి స్థల్ ను నిర్మిస్తుందని చెప్పారు. ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో అమృత్వాటిక పేరుతో నిర్మిస్తున్న స్మృతి వనానికి దేశవ్యాప్తంగా ఉన్న గ్రామాల నుంచి మట్టిని సేకరిస్తున్నారని సంగప్ప పేర్కొన్నారు. గ్రామాల నుంచి తీసుకొచ్చిన మట్టిని జిల్లాలకు, తద్వారా రాష్ట్రానికి, కేంద్రానికి పంపిస్తారని వివరించారు. అందులో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని గ్రామాల నుంచి తీసుకువచ్చిన మట్టిని జిల్లాకు పంపిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు మారుతి రెడ్డి, సాయిరాం, సుధాకర్, కాశీనాథ్, రాజు గౌడ్, సతీష్, పట్నం మాణిక్, సగనాకర్, సంగమేశ్వర్, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.



## నిజాంపేట్ మండల ముదిరాజ్ అధ్యక్షునిగా చిలుక అంజి

**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండలం ముదిరాజ్ అధ్యక్షులుగా చిలుక అంజి ముదిరాజ్ ను నియమిస్తు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు పులిమామిడి రాజు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండు మోహన్, పత్తి రామకృష్ణ,పుట్టి కాశీనాథ్, పొట్టి రాజు పాల్గొన్నారు



# బబుల్‌గమ్ రోషన్ కి బ్లాక్ బస్టర్ స్టార్ట్ అవుతుంది

**నేచురల్ స్టార్ నాని**

ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల, పాపులర్ యాంకర్ సుమ కనకాల తనయుడు రోషన్ కనకాల జెన్జీ లవ్ స్టోరీ 'బబుల్‌గమ్' సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. క్షణం, కృష్ణ అండ్ హిజ్ లీల చిత్రాలలో ఎక్స్ ట్రార్డినరీ వర్క్ తో ఆకట్టుకున్న దర్శకుడు రవికాంత్ పేరెపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మహేశ్వరి మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మానస చౌదరి కథానాయిక. ఇటివలే విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు నేచురల్ స్టార్ నాని ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ చిత్రం టీజర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఈ ఘనంగా జరిగిన వేడుకలో 'బబుల్‌గమ్' టీజర్ ని లాంచ్ చేశారు హీరో నాని. ప్రేమను బబుల్‌గమ్‌తో పోలుస్తూ వాయిస్ తో ఓవర్‌తో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం ఎక్సయిటింగ్ గా సాగింది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. రోషన్ మాట్లాడుతున్నంత సేపు సుమ గారి కళ్ళల్లో ఆనందం చూశాను. రోషన్ తొలి సినిమాకే చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాడు. టీజర్ చూసినప్పుడు మా తమ్ముడు చాలా అద్భుతంగా చేశాడనే ఫీలింగ్ వచ్చింది. తొలి సినిమాకే చాలా యీజ్ తో చేశాడు. తనని స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు చాలా పర్ఫెక్ట్ గా కనిపించాడు. టీజర్ చూసినప్పుడు చాలా బలమైన కంటెంట్ వుందనిపిస్తుంది. రోషన్ కి ఆల్ ది వెరీ బెస్ట్. ఈ చిత్రం తనకి బ్లాక్ బస్టర్ స్టార్ట్ అవుతుంది. మరో సక్సెస్ ఫుల్ హీరో తెలుగు ఇండస్ట్రీ వచ్చాడని కాన్ఫిడెంట్ గా చెప్పగలను. టీజర్ చూసినప్పుడు ఆ నమ్మకం వచ్చింది. మానస స్క్రీన్ ప్రెజన్స్ బావుంది. వీరిద్దరి కెమిస్ట్రీ కూడా చక్కగా కుదిరింది. రవికాంత్ చాలా క్లారిటీ వున్న దర్శకుడు. తనకంటూ ఒక యునిక్ స్టయిల్ వుంది. ఆ యూనిక్ నెస్ ఈ టీజర్ లో కనిపిస్తుంది. తెలుగు సినిమాల్లో క్వాలిటీ ఫిలిమ్స్ కి మారు పేరుగా మారింది పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్ గారు, వివేక్ గారు. ఇది వారికి మరో విజయవంతమైన చిత్రం అవుతోంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. డిసెంబర్ 29న విడుదల చేస్తున్నారు. గ్రేట్ డేట్ ఇది. న్యూ ఇయర్, న్యూ వేవ్ రాబోతుంది ఇండస్ట్రీలోకి. ఆ రోజు బ్లాక్ బస్టర్ సక్సెస్ ని సెలబ్రేట్ చేసుకుందాం'' అన్నారు.



# పింక్ శారీలో సామ్ బ్లాస్టింగ్

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ సమంత రీసెంట్ గా ఖుషి మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఈ చిత్రం ఎవరేజ్ టాక్ సొంతం చేసుకుంది. విజయ్ దేవరకొండకి జోడీగా ఈ చిత్రంలో సమంత కనిపించడం విశేషం. ఇప్పుడు హిందీలో సమంత చేసిన సిటాడెల్ వెబ్ సిరీస్ కూడా రిలీజ్ కి సిద్ధం అవుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ప్రస్తుతం సిటాడెల్ ఇండియన్ వెర్షన్ ఉంది. అయితే మయోసైటిస్ ట్రీట్మెంట్ తీసుకున్న సమంత ప్రస్తుతం కొంత అనారోగ్యంతో ఉంది. దీనికోసం ప్రత్యేకంగా హెల్త్ కేర్ తీసుకుంటుంది. అందుకే ఏడాది పాటు సినిమాలకి దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యింది. అయితే సోషల్ మీడియాలో మాత్రం సమంత యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తనకి సంబందించిన అప్డేట్స్ ని షేర్ చేసుకుంటూ ఉన్నారు. ప్రస్తుతం విదేశీ టూర్స్ లో సమంత హ్యాపీగా రిలాక్స్ మోడ్ లో ఉంది. అప్పడప్పుడు హాట్ ఫోటో షూట్ లతో ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్స్ కి ఎంటర్టైన్మెంట్ అందిస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. పింక్ శారీలో అందాలని నిండుగా చూపిస్తూ అదిరిపోయే ఫోజులతో సమంత ఈ ఫోటోలలో హీట్ పెంచేస్తోంది. షార్ట్ హెయిర్ స్టైల్, పింక్ శారీ, స్లిమ్ లుక్ సామ్ కి మరింత గ్లామర్ తీసుకొచ్చాయి. ఈ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన కొద్ది సేపటికే లక్షల్లో లైక్స్ రావడం విశేషం.

# గ్రాండ్‌గా గోవాలో సంతోషం అవార్డ్స్



దాదాపు రెండు దశాబ్దాలకు పైగా సంతోషం సౌత్ ఇండియన్ అవార్డ్స్ కార్యక్రమం నిరాటంకంగా జరుగుతుంది. ఈసారి కూడా అదే విధంగా సంతోషం పత్రిక అధినేత, నిర్మాత సురేష్ కొండేటి ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నారు. తెలుగు సినిమా పరిశ్రమలో సురేష్ కొండేటి అంటే తలలో నాలుకలా ఉంటారన్న పేరు ఉండనే ఉంది. ఎందుకంటే ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి జర్నలిస్టుగా మారి ఆ తరువాత డిస్ట్రిబ్యూటర్ గా, నిర్మాతగా, సంతోషం పత్రిక అధినేతగా, నటుడుగా తనదైన ముద్ర వేసి ముందుకు దూసుకు వెళుతున్నారు. హీరో నాగార్జున సంతోషం సినిమా డిస్ట్రిబ్యూట్ చేసి తద్వారా సంతోషం పత్రిక మొదలు పెట్టిన సురేష్ కొండేటి నాగార్జున సలహా మేరకు అవార్డులు కూడా ప్రధానం చేయడం మొదలు పెట్టారు. ఇక అలా తెలుగు సినిమాలకు గత 21 ఏళ్లకుగా అవార్డులు అందించిన 'సంతోషం' వారపత్రిక ఆధ్వర్యంలో 22వ సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్ 2023 వేడుకలు ఈ ఏడాది గోవాలో గ్రాండ్ గా జరగనున్నాయి. ఇక ఈమేరకు గోవా ముఖ్యమంత్రితో కూడా సురేష్ కొండేటి భేటీ అయి గోవాలో ఎలా గ్రాండ్ గా జరపాలనే అంశాల గురించి ఇరువురు చర్చించుకోవడం జరిగింది. అక్కడి ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇక సంతోషం అధినేత సురేష్ కొండేటి ఈ ఏడాది జరగబోయే ఫంక్షన్ కు సంబంధించిన డేట్ త్వరలోనే ప్రకటించనున్నారు. ఈ వేడుకల్లోనే ఓటీటీ అవార్డులు కూడా ప్రధానం చేయనున్నారు. సురేష్ కొండేటి గత కొన్నేళ్లుగా సౌత్ ఇండియా లోని నాలుగు భాషల సినిమాలకు అవార్డులు అందిస్తూ వస్తున్నారు. మరికొద్ది రోజుల్లో జరగబోయే ఈ అవార్డు వేడుకల్లో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ బాషల సినిమాలకు అవార్డులు అందచేయనున్నారు.

# ప్రేమ విమానం ఆడియెన్స్‌కి ఓ మంచి ఫీలింగ్‌ని కలిగిస్తుంది

**అనసూయ భరద్వాజ్**




గూఢచారి, కేశవ, రావణాసుర వంటి సినిమాలతో పాటు డెవిల్, గూఢచారి 2 వంటి భారీ బడ్జెట్స్‌తో వైవిధ్యమైన సినిమాలను నిర్మిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ అభిషేక్ పిక్చర్స్, జీ 5 తో సంయుక్తంగా రూపొందించిన చిత్రం 'ప్రేమ విమానం'. ఈ వెబ్ ఫిల్మ్‌ను అక్టోబర్ 13న జీ 5లో రిలీజ్ చేయటానికి నిర్మాతలు సిద్ధమయ్యారు. అయితే ప్రేక్షకుల రిక్వెస్ట్ మేరకు ఈ చిత్రం, ఓ రోజు ముందుగానే అంటే అక్టోబర్ 12నే జీ 5లో స్ట్రీమింగ్ కానుంది. సంగీత్ శోభన్, శాన్వీ మేఘన హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో చిన్న పిల్లలుగా నిర్మాత అభిషేక్ నామా తనయులు దేవాన్ష్ నామా, అనిరుధ్ నామా నటించారు. సంతోష్ కాటా దర్శకత్వం వహించారు. వెన్నెల కిషోర్, అనసూయ భరద్వాజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీ ప్రీమియర్ షోని మంగళవారం మీడియాకు ప్రదర్శించారు.అనంతరం చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించింది. ఈ క్రమంలో... అనసూయ మాట్లాడుతూ.. 'కొన్ని సార్లు దర్శకులు చెప్పిన కథకు, తీసిన దాంట్లో తేడా ఉంటుంది. కానీ సంతోష్ మాత్రం ఏం చెప్పాడో.. ఎలా చెప్పాడో అదే తీశాడు. మొదటి సినిమా దర్శకుడిలా కనిపించలేదు. సెట్ లు ఎక్కువగా వేయలేదు. అంతా నేచురల్‌గా షూట్ చేశారు. చిన్న పిల్లలు షూటింగ్‌ను ఎంతో కష్టపడి చేశారు. నేను ప్రతీ సారి కొత్తగా ఉండే కథలను ఎంచుకుంటూ వస్తాను. నా బలం గ్లామర్ అని కొంత మంది అంటారు. కొంత మంది తిడుతారు. సినిమాలో అయినా నిజ జీవితంలో అయినా ఆనందంగా ఉండేందుకు నాకు నచ్చిన పాత్రలు, పనులు చేస్తాను. ఈ సినిమా సెట్ లో అంతా పాజిటివ్ వైబ్స్ వచ్చాయి. శాంత పాత్ర నాకు ఇచ్చినందుకు సంతోష్‌కు థాంక్స్. ఈ ప్రయాణం వల్ల ఈ చిత్రంతో ప్రేమలో పడిపోయాను. మంచి సినిమా చూశామనే ఫీలింగ్ మాత్రం అందరికీ వస్తుంది. మా ప్రేమ విమానంను అక్టోబర్ 12న జీ5లో అందరూ వీక్షించండి' అని అన్నారు.



# పలు లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో త్రిష

టాలీవుడ్ తో పాటు తమిళ్ లో స్టార్ హీరోయిన్ గా సుదీర్ఘ కాలం కొనసాగిన ముద్దుగుమ్మ త్రిష. వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా త్రిష కనిపిస్తుంది అంటూ అభిమానులు ఆమెపై ప్రశంసలు కురిపిస్తూ ఉంటారు. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ లో ఈమె సందడి తగ్గింది... కానీ కోలీవుడ్ లో మాత్రం జోరు కంటిన్యూ అవుతూనే ఉన్న విషయం తెల్సిందే. సూపర్ స్టార్ విజయ్ లియో సినిమాలో హీరోయిన్ గా నటించడంతో పాటు పలు లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటిస్తోంది. ఆ మధ్య పొన్నియన్ సెల్వన్ సినిమాలో నటించడం ద్వారా పాన్ ఇండియా రేంజ్ లో మంచి గుర్తింపు ను దక్కించుకున్న త్రిష తాజాగా తమిళ్ లో 'ది రోడ్' అనే సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఒక హైవే లోని మైలు రాయి వద్ద రెగ్యులర్ గా యాక్సిడెంట్స్ జరుగుతూ ఉంటాయి. అక్కడ ఎందుకు యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి అనేది అంతు పట్టకుండా ఉంటుంది. త్రిష తన ఫ్యామిలీని అక్కడే రోడ్డు యాక్సిడెంట్ లో మిస్ అవుతుంది. దాంతో అసలు అక్కడ ఏం జరుగుతుంది... ఎందుకు అక్కడే యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి అనే విషయం తెలుసుకునేందుకు రెడీ అవుతుంది. ఈ క్రమంలో ఆమెకు ఎదురైన అనుభవాలు ఇతర విషయాలను దర్శకుడు అరుణ్ వశీగరన్ ఆసక్తికరంగా మల్చడం లో విఫలం అయ్యాడు. అక్కడ త్రిష కి ఈ మధ్య మంచి సక్సెస్ లు పడ్డాయి. కానీ ఈ సినిమా మాత్రం నిరాశ పరిచింది. తెలుగు లో కూడా ఈ సినిమా ను మొదట విడుదల చేయాలని భావించారు... కానీ కొన్ని కారణాల వల్ల తెలుగు లో డబ్బింగ్ రిలీజ్ ను స్కిప్ చేశారు. ప్రముఖ నిర్మాత ఒకరు ది రోడ్ సినిమా హిట్ అయితే తెలుగు లో రీమేక్ చేయాలని భావించాడు. కానీ ఇప్పుడు అది లేనట్లే అనిపిస్తుంది. ది రోడ్ తెలుగు వర్షన్ రాకపోవడం మంచిదైంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎలాగూ ఓటీటీ లో తెలుగు వెర్షన్ కూడా వస్తుంది కనుక చూస్తారు. థియేటర్ లకు వస్తే ఈ సినిమా కి కచ్చితంగా తీవ్ర నష్టం వచ్చి ఉండేది అనేది కొందరి అభిప్రాయం. త్రిష ముందు ముందు అయినా తెలుగు లో వస్తుందా అనేది చూడాలి.

# నవంబర్ 3న `మా ఊరి పొలిమేర 2`



కొత్తకాన్సెప్ట్, డిఫరెంట్ నేపథ్య చిత్రాలను మన తెలుగు ఆడియన్స్ ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే వచ్చిన వైవిధ్యమైన చిత్రం 'మా ఊరి పొలిమేర. ఈ చిత్రం ఆడియన్స్ ను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ చిత్రం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ప్రస్తుతం మా ఊరి పొలిమేరకు సీక్వెల్ గా రాబోతున్న చిత్రం 'మా ఊరి పొలిమేర 2" చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణనంతర పనులను జరుపుకుంటోంది. ఈ చిత్రం నవంబరు 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్ లో విడుదలకు సిద్ధమైంది. అయితే ఈ చిత్రాన్ని చూసి ఎంతగానో నచ్చిన ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ఈ చిత్ర హక్కులను ఫ్యాన్సీ రేటుతో కొనుగోలు చేసి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత గౌరికృష్ణ మాట్లాడుతూ...``మా ఊరి పొలిమేర` మొదటి పార్ట్ ఎంతటి ఘనవిజయం అందుకుందో అందరికీ తెలిసిందే. సెకండ్ పార్ట్ పై ఇప్పటికే భారీ అంచానాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్ తో చేశాం. ఇటీవల విడుదలైన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. నవంబర్ 3న మా చిత్రాన్ని గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నాం`` అన్నారు. దర్శకుడు డా.అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ...``గ్రామీణ నేపథ్యంలో జరిగే మర్డర్ మిస్టరీకి బ్లాక్ మ్యాజిక్ అంశాన్ని జోడించి `మా ఊరి పొలిమేర2` చిత్రాన్ని తెరకెక్కించాం. మొదటి పార్ట్ కన్నా సెకండ్ పార్ట్ ఇంకా ఎంతో ఇంట్రస్టింగ్ గా ఉండబోతుంది. నవంబర్ 3న మా సినిమా గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ కాబోతుంది`` అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.